ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 14.08.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 ను ఈ ఏడాది ఇన్ వెస్ట్ తెలంగాణ ఇతివృత్తంతో ఘనంగా నిర్వహించాలని ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణ యం తీసుకున్నా రు.

2. దేశ ఐక్యత , సమగ్రత, భద్రతను కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

3. గోదావరి పుష్కరాలు –2027' ఏర్పాట్ల పనులను సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించాలని ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు.

4. రాష్ట్రంలోని 14 జిల్లాలకు ఈరోజు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**కేబినెట్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నా రు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి , వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో

పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' ఇతివృత్తంతో సదస్సు నిర్వహించనున్నారు. రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డుల పంపిణీని ప్రారంభిస్తారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

<u>బైట్ – పొంగులేటి</u>

డెస్క్

**హర్ ఘర్ తిరంగా**

దేశ ఐక్యత, సమగ్రత, భ4ద్రతను కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై బీజేపీ నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో ఆయన ప్రసంగించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయడంతో పాటు, ప్రతి భారతీయుడు చేతిలో జెండా పట్టుకుని తిరంగా యాత్రలో పాల్గొనాలని కోరారు. దేశ అభివృద్ధిని అడ్డుకునే , దేశ వ్యతిరేక కుట్రలకు పాల్పడే శక్తులను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా జాతీయ జెండాను చేతబట్టి వేలాది మంది యాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యాత్రకు వచ్చిన వారిలో అత్యధికులు జెన్‌జీలే కనిపిస్తున్నారని, దేశ గౌరవాన్ని గుండెల్లో పెట్టుకుని వారు నడిచారని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. . స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. కుల , మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా భారతీయులంతా ఐక్యంగా దేశ సమగ్రత , భద్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ

అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ , తదితరులు ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు జాతీయ జెండాలతో తిరంగా యాత్రలో పాల్గొన్నారు.

డెస్క్

**పుష్కరాలు**

'గోదావరి పుష్కరాలు–2027' ఏర్పాట్ల పనులను సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభించాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి , కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పుష్కరాల ఏర్పాట్లపై శాఖలవారీగా సమీక్షించారు. పుష్కరాల కోసం ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించిందని మంత్రి తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్- 1 ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, కీలక ప్రాంతాల్లో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు రవాణా ఇబ్బందులు లేకుండా రోడ్ల కనెక్టివిటీని మెరుగుపరచాలని, అవసరమైతే స్థానిక నిధులతో పనులు చేపట్టాలని సూచించారు.

డెస్క్

**PREZ- ADDRESS**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగం ఈ సాయంత్రం 7 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. అలాగే, దూరదర్శన్ అన్ని ఛానెళ్లలో మొదట హిందీలోనూ, ఆ తర్వాత ఆంగ్లంలోనూ ప్రసారం అవుతుంది. ఆకాశవాణి రాత్రి 9 గంటల 30 నిమిషాలకు రాష్ట్రపతి ప్రసంగాన్ని ప్రాంతీయ భాషాలో ప్రసారం చేస్తుంది.

**NSD**

**గవర్నర్**

తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు

శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సార్వభౌమత్వం , ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

డెస్క్

**విగ్రహాలు**

హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా ఫూలే , సావిత్రీబాయి ఫూలే దంపతుల విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అజారుద్దీన్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు , కె.కేశవరావు హాజరయ్యారు.

డెస్క్

**డీకే అరుణ**

దేశ ఐక్యత , సమగ్రతల పరిరక్షణకు ప్రజలంతా కుల ,మతాలకు అతీతంగా కలసికట్టుగా ఉండాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపుతో మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ...

బైట్ ... డీకే అరుణ, ఎంపీ

పిటిసి, మహబూబ్ నగర్

**వాతావరణం**

తెలంగాణలోని 14 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హనుమకొండ , హైదరాబాద్, జనగామ, కామారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక

మోస్తరు వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

పీఎస్

**హర్ ఘర్ తిరంగా**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఈరోజు హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల తో పాటు అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో తిరంగా యాత్రల ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్లలో జరిగిన ర్యాలీలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ...

బైట్ ... రెడ్డబోయిన గోపి

పిటిసి, సిరిసిల్ల

**భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందులో 37 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ ఈరోజు పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నాటికి ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేసేలా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.

పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం

**ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**

కాంగ్రెస్ పభ్రుత్వం మళ్లీ అధికారంలోకి రాదనే భయంతో ముఖ్యమంత్రి, మంత్రులు దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ధోరణిలో ఉన్నారని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈరోజు నిర్మల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థలు, జిల్లా–మండల పరిషత్తు, జీహెచ్ఎంసీ ఎన్నికలను నిర్వహించకుండా పభ్రుత్వం ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తోందన్నారు.

పిటిసి, నిర్మల్

**రాజన్న సిరిసిల్ల కలెక్టర్**

రైతులు పంటల సాగు కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ఎరువుల కొరత లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు.

పిటిసి, సిరిసిల్ల

**భూభారతి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 11 గ్రామాల్లో 'భూభారతి' భూముల రీ-సర్వే ప్రక్రియను రెవెన్యూ అధికారులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. మేడ్చల్ , ఘట్కేసర్, కీసర మండలాల్లో మూడు గ్రామాల చొప్పున , అలాగే మూడుచింతలపల్లి , శామీర్ పేట్ మండలాల్లో ఒక్కో గ్రామంలో ఈ రీ-సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

పిటిసి, మేడ్చల్ మల్కాజిగిరి